ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
మన ప్రజాప్రతినిధి
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
తెలుగు దినపత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :294 మంగళవారం ఆగష్టు 18 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# డాక్యుమెంట్ రైటర్ల నుండి ముడుపులు అందుకుంటున్న ...
# పల్నాడు జిల్లా నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్

- పల్నాడు జిల్లా నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ అ మజాకా...?
- రిజిస్ట్రేషన్ కో రేటు..! నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి దందా.. రాజ్యమేలుతోంది .?
- సబ్ రిజిస్ట్రేసన్ కార్యాలయంలో మూడు లంచాలు.. ఆరు అక్రమాలుగా అవినీతి వర్ధిల్లుతోంది.
- పల్నాడు జిల్లా నరసరావుపేట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది. అడిగినంత ఇస్తే కానీ ఇళ్లు, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ కావడం లేదు...?
- ఔట్ సోర్సింగ్ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ముడుపులను పుచ్చుకుంటున్నారు అని జిల్లాలో గుసగుసలు...?
- కొన్ని పెద్ద రిజిస్ట్రేషన్లపై ఏకంగా 10,0000 లక్ష రూపాయల పైనే దండుకుంటున్నట్లు సమాచారం.
- రిజిస్ట్రేషన్ ఫీజుతో పాటు ఎస్ఆర్వో, సిబ్బంది వాటా ముట్టజెప్పితేనే రిజిస్ట్రేషన్ల పని పూర్తవుతోంది.




(ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం పల్నాడు జిల్లా నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ) //మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగా రిజిస్ట్రేషన్‌కో రేటు..! పల్నాడు జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి దందా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది. అడిగినంత ఇస్తే కానీ ఇళ్లు, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ కావడం లేదు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ముడుపులను పుచ్చుకుంటున్నారు అని జిల్లాలో గుసగుసలు. కొన్ని పెద్ద రిజిస్ట్రేషన్లపై ఏకంగా . లక్షల్లో డబ్బులు దండుకుంటున్నట్లు సమాచారం. రిజిస్ట్రేషన్ ఫీజుతో పాటు ఎస్ఆర్వో, సిబ్బంది వాటా ముట్టజెప్పితేనే రిజిస్ట్రేషన్ పని పూర్తవుతోంది.!నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అన్నీ పత్రాలు సక్రమంగా ఉన్నా.. ఏదో ఒక తిరకాసు పెడుతూ 20,000 ఇరవై వేల నుండి 50,000 యాభై వేల వరకు డబ్బులు వసూలు చేస్తున్నారు,




కొన్ని పెద్ద రిజిస్ట్రేషన్లపై ఏకంగా .లక్షల పైనే దండుకుంటున్నట్లు సమాచారం. రిజిస్ట్రేషన్ ఫీజుతో పాటు ఎస్ఆర్వో, సిబ్బంది వాటా ముట్టజెప్పితేనే రిజిస్ట్రేషన్ పని పూర్తవుతోంది.ఎస్ఆర్వో డాక్యుమెంట్ రైటర్లను ఏజెంట్లుగా పెట్టుకొని దందా సాగిస్తున్నారనే ఆరోపణలున్నాయి.?

ఎన్‌కంబరమెన్స్ సర్టిఫికెట్ (ఈసీ. సిసి) జారీకి గంట, అలాగే ఈసీ నకలు మ్యానువల్‌గా ఇచ్చేందుకు 24 గంటలు, పెళ్లిళ్ల రిజిస్ట్రేషన్‌కు గంట, పెండింగ్ డాక్యుమెంట్లు ఇచ్చేందుకు ఒక రోజు, పెండింగ్ డాక్యుమెంట్లు సెక్షన్ 47-ఏ కింద జారీ చేసేందుకు 7 రోజులు, భూముల మార్కెట్ వాల్యుయేషన్ సర్టిఫికేట్లు ఇచ్చేందుకు గంట సమయం కేటాయిస్తూ సిటిజన్ చార్టులో పేర్కొన్నారు. అయితే ఇవ్వన్ని నామ మాత్రమే. అదనంగా ముడుపులు చెల్లిస్తేనే పనులు జరుగుతాయి. లేకుంటే రోజుల తరబడి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని పల్నాడు జిల్లా నరసరావుపేట వాసులు పేర్కొంటుండటం గమనర్హం.

## -అధికారి చేయి తడపాల్సిందే..!

పల్నాడు జిల్లా కేంద్రంలో ఇబ్బడి ముబ్బడిగా వెంచర్లు వెలుస్తున్నాయి. వీటికి ఎటువంటి అనుమతులులేవు. ఇది సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులకు కాసులు కురిపిస్తోంది. ప్లాట్‌కు .20,000 ఇరవై వేల రూపాయలు ఇస్తే చాలు ఎలాంటి, అభ్యంతరాలు లేకుండా,నిబంధనలను తుంగలో తొక్కి ఎంచక్కా రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు సమాచారం. కార్యాలయంలో చేయి తడపందే ఏ పనీ జరగడం లేదు. అని జిల్లాలో గుసగుసలు ఇప్పటికైనా జిల్లా అధికారులు




## -మొత్తంగా పైసలిస్తే కానీ.. పనికావడం లేదు. పని త్వరగా పూర్తికావాలంటే అధికారుల చేతులు తడపాల్సిందే

అసలు ఎలాంటి రిస్క్ లేకుండా పేపర్ వర్క్ స్మూత్‌గా అయిపోవాలంటే మధ్యవర్తులను సంప్రదించాల్సిందే. ప్రతీపనికి రేటు ఫిక్స్ చేసి మరీ కార్యాలయ అధికారులు మధ్యవర్తులను నియమించుకుని అడ్డగోలుగా దండుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొత్తంగా సబ్ రిజిస్ట్రేసన్ కార్యాలయంలో మూడు లంచాలు.. ఆరు అక్రమాలుగా అవినీతి వర్ధిల్లుతోంది. కార్యాలయంలో వివిధ సేవలకు సమయపాలన అంటూ లేకపోవడం గమనర్హం.భూముల దస్తావేజుల రిజిస్ట్రేషన్లు చేసేందుకు గరిష్ఠంగా 24 గంటల సమయం పడుతుండగా, కంప్యూటరైజ్డ్




స్పందించి అక్రమ రేజిస్ట్రేషన్లు చేస్తూ వసూళ్ళకి తెగబడుతున్న సబ్ రిజిస్ట్రార్ పై తగిన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్న పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రజలు ...ఇంత వ్యవహారం జరుగుతున్న జిల్లాలో జాడలేని అవినీతి నిరోధక శాఖ విజిలెన్స్ అధికారులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై నిఘాను వహించి సబ్ రిజిస్ట్రార్ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజానీకం ( వేచి చూడండి అతి మీ ముందుకు మరో సంచలనాత్మక కథనం 2 మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో త్వరల

మన ప్రజాప్రతినిధి
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
తెలుగు దినపత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :294 మంగళవారం ఆగష్టు 18 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# ప్రేమ ముసుగులో పెరుగుతున్న నేరాలు

- పెళ్లి హామీలు...మోసాలు... చివరకు హత్యలు
- యువతుల భద్రతపై దేశవ్యాప్తంగా ఆందోళన
- అప్రమత్తతే ప్రాణాలను కాపాడే మార్గం



ఆగస్టు 17 (మనప్రజాప్రతినిధి): ప్రేమ, వివాహం పేరుతో యువతులను నమ్మించి మోసగించడం, శారీరకంగా మరియు మానసికంగా వేధించడం, చివరకు హత్యలకు పాల్పడటం వంటి ఘటనలు దేశవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయి. హైదరాబాద్‌లోని బాలాపూర్‌లో యువతిని హత్య చేసి గోనె సంచిలో తరలించే ప్రయత్నం చేసిన ఘటన మరోసారి ఇలాంటి నేరాల తీవ్రతను వెలుగులోకి తీసుకొచ్చింది. ప్రేమ పేరుతో ప్రారంభమైన సంబంధాలు కొన్నిసార్లు దారుణ నేరాలకు దారితీయడం సమాజాన్ని కలవరపెడుతోంది. గత కొన్నేళ్లుగా దేశంలోని పలు రాష్ట్రాల్లో ప్రేమ, వివాహ హామీలు, సహజీవనం, ఆర్థిక ప్రయోజనాల పేరుతో మోసాలు పెరుగుతున్నాయని న్యాయ నిపుణులు, సామాజిక వేత్తలు చెబుతున్నారు. కొంతమంది వ్యక్తులు యువతుల నమ్మకాన్ని దుర్వినియోగం చేసుకుని తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని పేర్కొంటున్నారు. పరిస్థితులు తమకు అనుకూలంగా లేకపోతే బెదిరింపులు, దాడులు, హత్యల వరకు వెళ్తున్న ఘటనలు నమోదవుతున్నాయి. సామాజిక మాధ్యమాల విస్తరణతో పరిచయాలు వేగంగా పెరుగుతున్నప్పటికీ, వాటి వెనుక ఉన్న వ్యక్తుల నేపథ్యాన్ని 2

## కల్యాణ లక్ష్మి కొనసాగించాలని ధర్నా



- హబ్సిగూడలో బీఆర్ఎస్ భారీ నిరసన
- షాదీ ముబారక్ యథాతథంగా అమలు చేయాలని డిమాండ్ 2
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు, యువత
- ప్రభుత్వం వెంటనే స్పందించాలని విజ్ఞప్తి

## నకిలీ విగ్రహంతో మోసం.. ఆరుగురు అరెస్ట్



- లక్ష్మీదేవి విగ్రహం పేరిట మోసయత్నం
- అరుదైన రాయి అంటూ అమాయకులకు వల
- టాస్క్‌ఫోర్స్, పోలీసుల సంయుక్త దాడి
- విగ్రహం, వాహనం, ఫోన్లు స్వాధీనం 2

## ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు



- వెంకటపాలెంలో నేతల నివాళి కార్యక్రమం
- పాల్గొన్న నారా లోకేశ్, మంత్రులు
- అసెంబ్లీకి బయలుదేరిన ప్రజాప్రతినిధులు
- పెద్ద సంఖ్యలో హాజరైన రైతులు 2

## విశాఖలో సీఐఎస్ఎఫ్ డీజీ పర్యటన



- ఉక్కు కర్మాగారం, పోర్టు భద్రతపై సమీక్ష
- శిక్షణ కార్యక్రమాలను పరిశీలించిన డీజీ
- సిబ్బందితో సమావేశంలో కీలక సూచనలు
- నైపుణ్యాభివృద్ధి, సాంకేతికతపై దృష్టి 2

## 'ఒక కొత్త ప్రారంభం' పుస్తకావిష్కరణ




-100 రోజుల పాలనపై కాఫీ టేబుల్ బుక్ విడుదల
-ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ చేతుల మీదుగా ఆవిష్కరణ
-ప్రభుత్వ కార్యక్రమాల చిత్రాల సమాహారం
-ప్రజలకు పాలన వివరాలు చేరవేసే ప్రయత్నం 2

## రైతులకు పంట రుణాల మాఫీ



- సహకార బ్యాంకు రుణాలపై అదనపు ఉపశమనం
- అసెంబ్లీలో ప్రకటన చేసిన ముఖ్యమంత్రి
- వ్యవసాయ కుటుంబాలకు ఊరటనిచ్చే నిర్ణయం
- రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి 3

## మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబాటు



-ప్రత్యేక జాబ్ పోర్టల్‌ను ప్రారంభించిన మంత్రి
-మహాలక్ష్మి హామీ అమలుపై స్పష్టత
-నైపుణ్యాభివృద్ధి, ఉపాధికి ప్రాధాన్యం
-మెదక్ ఖిల్లాకు ప్రత్యేక తపాలా కవర్ ఆవిష్కరణ

మెదక్, ఆగస్టు 17 (మనప్రజాప్రతినిధి): మహిళల ఆర్థిక స్వావలంబన, యువతకు నైపుణ్యాభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని శక్తి, కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు మరియు గనుల శాఖ మంత్రి డాక్టర్ జీ. వివేక్ వెంకటస్వామి తెలిపారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని శాంతా బయోటెక్నాలజీస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక జాబ్ పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. దేశంలోనే తొలిసారిగా ఈ తరహా 3

# ప్రేమ ముసుగులో పెరుగుతున్న నేరాలు


మెదటి పేజీ తరువాయి

పూర్తిగా తెలుసుకోకుండా సంబంధాలు కొనసాగించడం ప్రమాదకరంగా మారుతోందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. వ్యక్తిగత వివరాలు, కుటుంబ నేపథ్యం, ఉద్యోగం, గత చరిత్ర వంటి అంశాలను నిర్ధారించుకోవడం అవసరమని సూచిస్తున్నారు. యువతులు మాత్రమే కాకుండా యువకులు కూడా భావోద్వేగాలకు లోనై తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్తపడాలని నిపుణులు సూచిస్తున్నారు. వివాహం వంటి కీలక నిర్ణయాల్లో కుటుంబ సభ్యుల సలహాలు, చట్టపరమైన రక్షణలు, సామాజిక భద్రత అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని చెబుతున్నారు. అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులను లేదా కుటుంబ సభ్యులను ఆశ్రయించాలని సూచిస్తున్నారు.మహిళలపై నేరాలను అరికట్టేందుకు కఠిన చట్టాలు ఉన్నప్పటికీ, అవగాహన లోపం, భయం, సామాజిక ఒత్తిళ్ల కారణంగా అనేక బాధితులు ముందుకు రావడం లేదని మహిళా సంఘాలు పేర్కొంటున్నాయి. ప్రతి అనుమానాస్పద ఘటనను ప్రారంభ దశలోనే గుర్తించి ఫిర్యాదు చేయడం ద్వారా పెద్ద ప్రమాదాలను నివారించవచ్చని అవి సూచిస్తున్నాయి. ప్రేమ అనేది విశ్వాసం, గౌరవం, బాధ్యతలపై నిలబడాలి కానీ మోసం, బెదిరింపులు, హింసకు మార్గం కాకూడదు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఇలాంటి ఘటనలు యువత, తల్లిదండ్రులు, సమాజం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాయి. సంబంధాల విషయంలో జాగ్రత్త, చట్టపరమైన అవగాహన, కుటుంబ మద్దతు ఉంటేనే ఇలాంటి విషాదాలను నివారించగలమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# నకిలీ విగ్రహంతో మోసం.. ఆరుగురు అరెస్ట్


మెదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఆగస్టు 17 (మనప్రజాప్రతినిధి): నకిలీ పంచలోహ లక్ష్మీదేవి విగ్రహం, మహిమలు ఉన్నాయంటూ ప్రచారం చేసిన ఓ రాయి పేరిట అమాయకులను మోసం చేసేందుకు ప్రయత్నించిన ఆరుగురు సభ్యుల ముఠాను హైదరాబాద్ నగర పోలీసులు అరెస్టు చేశారు. జూబ్లీహిల్స్ జోన్ టాస్క్‌ఫోర్స్, మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల సంయుక్త చర్యలో ఈ ముఠా గుట్టురట్టైంది. నిందితుల వద్ద నుంచి నకిలీ విగ్రహం, గులాబీ రంగు రాయి, వాహనం, మొబైల్ ఫోన్లు సహా పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డిప్యూటీ కమిషనర్ గాయక్వాడ్ వైభవ్ రఘునాథ్ వెల్లడించిన వివరాల ప్రకారం, కాటేదాన్‌లోని లక్ష్మీగూడ ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు నకిలీ పురాతన వస్తువులను అధిక ధరలకు విక్రయించేందుకు కొనుగోలుదారుల కోసం ఎదురుచూస్తున్నారనే సమాచారం పోలీసులకు అందింది. దీంతో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి దాడి నిర్వహించాయి.విచారణలో మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేటకు చెందిన కేతావత్ రాజు అలియాస్ కట్టప్ప, హైదరాబాద్‌కు చెందిన పి. నరసింహ, వడత్య కుమార్, ప్రవీణ్ సింగ్, మంగళి బసవ నరేష్, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన చల్లా రవి కలిసి ముఠాగా ఏర్పడినట్లు తేలింది. ప్రజలను నమ్మించి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశంతో ఈ వ్యవహారాన్ని నడిపినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల దర్యాప్తులో 2024లో పి. నరసింహ అనే వ్యక్తి నకిలీ పంచలోహ లక్ష్మీదేవి విగ్రహాన్ని రూ.10 లక్షలకు కొనుగోలు చేసి మోసపోయినట్లు వెల్లడైంది. అనంతరం ఆ విగ్రహాన్ని ఇతరులకు అందజేసి, దానికి దివ్యశక్తులు ఉన్నాయని, అదృష్టాన్ని తీసుకొస్తుందని ప్రచారం చేస్తూ అమాయకులకు కోట్ల రూపాయలకు విక్రయించేందుకు కుట్ర పన్నినట్లు తెలిసింది.ఇదే సమయంలో కేతావత్ రాజు తన వద్ద ఉన్న గులాబీ రంగు రాయిని అత్యంత అరుదైనదిగా, ప్రత్యేక శక్తులు కలిగినదిగా ప్రచారం చేసి అధిక ధరలకు అమ్మాలని యత్నించినట్లు పోలీసులు తెలిపారు. ఈ రెండు వస్తువులను ఉపయోగించి కొనుగోలుదారులను మోసం చేసే ప్రయత్నం జరుగుతుండగానే పోలీసులు దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి ఒక నకిలీ పంచలోహ లక్ష్మీదేవి విగ్రహం, ఒక గులాబీ రంగు రాయి, ఒక కారు, ఐదు మొబైల్ ఫోన్లు, మూడు రసాయన ద్రావణాల సీసాలు, రెండు ఎరుపు రంగు తువాళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం మైలార్‌దేవ్‌పల్లి పోలీసు స్టేషన్‌కు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు ఇలాంటి మహిమలు, దివ్యశక్తుల పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# 'ఒక కొత్త ప్రారంభం' పుస్తకావిష్కరణ


మెదటి పేజీ తరువాయి


చెన్నై, ఆగస్టు 17 (మనప్రజాప్రతినిధి): తమిళనాడు ముఖ్యమంత్రి ఎస్. జోసెఫ్ విజయ్ సోమవారం రాష్ట్ర సచివాలయంలో 'ఒక కొత్త ప్రారంభం' పేరుతో రూపొందించిన ప్రత్యేక కాఫీ టేబుల్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి 100 రోజుల కాలంలో ముఖ్యమంత్రి పాల్గొన్న వివిధ కార్యక్రమాలు, తీసుకున్న నిర్ణయాలు, నిర్వహించిన పర్యటనలకు సంబంధించిన చిత్రాలు, వివరాలతో ఈ పుస్తకాన్ని రూపొందించారు. రాష్ట్ర సమాచార, ప్రజా సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఈ పుస్తకాన్ని సిద్ధం చేశారు. ప్రభుత్వ తొలి 100 రోజుల కార్యకలాపాలను ప్రజలకు సమగ్రంగా తెలియజేయడం లక్ష్యంగా ఈ ప్రచురణను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. వివిధ ప్రభుత్వ కార్యక్రమాల దృశ్యాలతో పాటు వాటి నేపథ్య వివరాలను కూడా ఇందులో పొందుపరిచారు.ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ పాల్గొన్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, సమీక్షా సమావేశాలు, ప్రజా ప్రతినిధులతో సమావేశాలు, ప్రభుత్వ నిర్ణయాలకు సంబంధించిన ముఖ్య ఘట్టాలను పుస్తకంలో పొందుపరిచినట్లు వెల్లడించారు. చిత్రాల ద్వారా ప్రభుత్వ పనితీరును ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో దీనిని రూపొందించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ చర్యలు, పరిపాలనా సంస్కరణలను ఒకేచోట సమగ్రంగా చూపించే ప్రయత్నంగా ఈ పుస్తకాన్ని అభివర్ణిస్తున్నారు. తొలి 100 రోజుల పాలనలో సాధించిన ముఖ్య విజయాలను ఇందులో ప్రతిబింబించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు సమాచారం.పాలనలో పారదర్శకత, ప్రజలకు సమాచారాన్ని చేరవేయడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యాల్లో ఒకటిగా ఉందని అధికారులు తెలిపారు. ప్రజలతో ప్రభుత్వం నిరంతరం అనుసంధానమై ఉండేందుకు ఇలాంటి ప్రచురణలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, సమాచార శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వ తొలి 100 రోజుల ప్రయాణాన్ని ప్రతిబింబించే ఈ కాఫీ టేబుల్ పుస్తకం ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# కల్యాణ లక్ష్మి, కొనసాగించాలని ధర్నా


మెదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఆగస్టు 17 (మనప్రజాప్రతినిధి): కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హబ్సిగూడ చౌరస్తా వద్ద సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ధర్నా సందర్భంగా నిరసనకారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పథకాల కొనసాగింపుపై స్పష్టత ఇవ్వాలని కోరారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలులో ఎలాంటి ఆటంకాలు కలగకూడదని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించే ఈ పథకాలు వేలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చాయని పేర్కొన్నారు. సామాజిక భద్రతకు దోహదపడుతున్న ఈ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ప్రస్తుతం అనేక కుటుంబాలు ఈ పథకాలపై ఆధారపడి ఉన్నాయని, వాటి అమలులో మార్పులు లేదా పరిమితులు విధిస్తే పేద ప్రజలపై అదనపు భారం పడే అవకాశం ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు, యువత కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పేద కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని, వాటిని నిరాటంకంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అనిశ్చితి ఉండకూడదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కొనసాగింపుపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం ప్రకటించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు హెచ్చరించారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు


మెదటి పేజీ తరువాయి

అమరావతి, ఆగస్టు 17 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతంలోని వెంకటపాలెంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి రాష్ట్ర విద్య, సమాచార సాంకేతిక శాఖ మంత్రి నారా లోకేష్ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన నాయకుడిగా ఎన్టీఆర్‌ను కొనియాడారు. రాజకీయ, సామాజిక రంగాల్లో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి ఎన్టీఆర్ అందించిన ప్రాధాన్యాన్ని గుర్తు చేసుకున్నారు.నివాళి కార్యక్రమం అనంతరం నారా లోకేష్‌తో పాటు మంత్రులు, ప్రజాప్రతినిధులు అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు అక్కడి నుంచి బయలుదేరి వెళ్లారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చించేందుకు శాసనసభ సమావేశాలకు సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమంలో రాజధాని ప్రాంతానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్టీఆర్‌పై తమ అభిమానాన్ని చాటుతూ ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించారు. రాజధాని ప్రాంత అభివృద్ధి అంశాలపై కూడా పలువురు రైతులు నేతలతో చర్చించినట్లు సమాచారం.వెంకటపాలెంలో నిర్వహించిన ఈ కార్యక్రమం సందర్భంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు కూడా భారీగా తరలివచ్చారు. ఎన్టీఆర్ జయహో నినాదాలతో ప్రాంతం మార్మోగింది. నాయకుల రాకతో కార్యక్రమ ప్రాంగణంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఎన్టీఆర్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు పార్టీ కట్టుబడి ఉందని నాయకులు పేర్కొన్నారు. తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం ఆయన చూపిన మార్గంలోనే పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఆశయాలను స్మరించుకుంటూ పలువురు నేతలు నివాళులర్పించారు.

# విశాఖలో సీఐఎస్ఎఫ్ డీజీ పర్యటన


మెదటి పేజీ తరువాయి


విశాఖపట్నం, ఆగస్టు 17 (మనప్రజాప్రతినిధి): కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్) డైరెక్టర్ జనరల్ ప్రవీర్ రంజన్ విశాఖపట్నంలోని సీఐఎస్ఎఫ్ యూనిట్లను సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. అదనపు డైరెక్టర్ జనరల్ బినీతా ఠాకూర్, పలు ఇన్‌స్పెక్టర్ జనరల్స్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్స్‌తో కలిసి ఆయన ఈ పర్యటనలో పాల్గొన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం, విశాఖ పోర్టు అథారిటీ పరిధిలోని సీఐఎస్ఎఫ్ యూనిట్ల పనితీరును పరిశీలించారు. సీఐఎస్ఎఫ్ యూనిట్ విశాఖ ఉక్కు కర్మాగారానికి చేరుకున్న డైరెక్టర్ జనరల్‌కు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ యాజమాన్యంతో సమావేశమై భద్రతా అంశాలపై చర్చించారు. ఉక్కు కర్మాగారంలోని పలు విభాగాలను సందర్శించి భద్రతా చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు.తదుపరి విశాఖ పోర్టు అథారిటీ పరిధిలోని సీఐఎస్ఎఫ్ యూనిట్‌ను సందర్శించిన ఆయన, పోర్టు భద్రతా శిక్షణా కోర్సు నిర్వహణను సమీక్షించారు. కీలక పోర్టు ప్రాంతాలను పరిశీలించి భద్రతా సన్నద్ధత స్థాయిని అంచనా వేశారు. పోర్టు యాజమాన్యం, సీనియర్ సీఐఎస్ఎఫ్ అధికారులు, నౌకాశ్రయ భద్రతా బృందాలతో సమావేశమై భద్రతా వ్యవస్థలపై చర్చించారు. విశాఖ కేంద్రంగా పనిచేస్తున్న వివిధ సీఐఎస్ఎఫ్ యూనిట్ల కమాండర్లతో కూడా డైరెక్టర్ జనరల్ సమావేశమయ్యారు. ప్రస్తుత భద్రతా సవాళ్లు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సిబ్బంది సామర్థ్య పెంపు వంటి అంశాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా భద్రతా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సంయుక్త సైనిక్ సమ్మేళనంలో పాల్గొన్న ప్రవీర్ రంజన్, విధి నిర్వహణలో వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. నిరంతర నైపుణ్యాభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అవలంబన, విధుల పునర్వ్యవస్థీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. దళంలో మహిళల పాత్ర రోజురోజుకు పెరుగుతోందని, వారికి మరింత అవకాశాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మద్యపానం, ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యకర జీవనశైలి వంటి అంశాల వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలపై కూడా సిబ్బందికి అవగాహన కల్పించారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ పర్యటన ద్వారా విశాఖ ప్రాంతంలోని కీలక పారిశ్రామిక, నౌకాశ్రయ భద్రతా వ్యవస్థల పనితీరును

# రైతులకు పంట రుణాల మాఫీ




చెన్నై, ఆగస్టు 17 (మనప్రజాప్రతినిధి): తమిళనాడు ప్రభుత్వం రైతులకు మరో కీలక శుభవార్త అందించింది. సహకార బ్యాంకుల ద్వారా రైతులు పొందిన పంట రుణాలపై అదనపు రుణ మాఫీని ప్రకటించింది. తమిళనాడు శాసనసభలో నిబంధన 110 కింద ముఖ్యమంత్రి ఎస్. జోసెఫ్ విజయ్ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం, రైతులపై ఆర్థిక భారం తగ్గించడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. పంటల సాగులో ఎదురవుతున్న సవాళ్లు, ప్రకృతి వైపరీత్యాలు, ఉత్పత్తి వ్యయాల పెరుగుదల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ చర్యకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు.సహకార బ్యాంకుల ద్వారా తీసుకున్న పంట రుణాలపై అదనపు మాఫీ అమలు చేయడం వల్ల వేలాది మంది రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరనుంది. రుణ భారం తగ్గడంతో రైతులు తదుపరి పంటల సాగుపై మరింత దృష్టి సారించే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్య అంశాలుగా కొనసాగుతాయని తెలిపారు. రైతులు ఆర్థికంగా బలపడితేనే వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయానికి సంబంధించిన అమలు విధానాలు, అర్హత ప్రమాణాలు, మాఫీ పరిధి వంటి వివరాలను సంబంధిత శాఖలు త్వరలో ప్రకటించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. సహకార బ్యాంకులు, వ్యవసాయ శాఖలతో సమన్వయం చేసుకుని అమలు ప్రక్రియ చేపట్టనున్నట్లు వెల్లడించాయి. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. పంట రుణాల అదనపు మాఫీ నిర్ణయం రైతులకు ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా వ్యవసాయ రంగానికి కొత్త ఉత్సాహాన్ని తీసుకురానుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

# మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబాటు




పోర్టల్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పారిశ్రామిక రంగ అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రి చెప్పారు. ముప్పిరెడ్డిపల్లి పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న వందలాది పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య మానవ వనరులను తయారు చేయడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఐటీఐ, పాలిటెక్నిక్ కోర్సుల్లో మార్పులు తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగాల పేరుతో యువత మోసపోకుండా పారదర్శక వ్యవస్థ ద్వారా అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. విదేశీ ఉపాధి అవకాశాల కోసం జర్మన్, జపనీస్ భాషల్లో కూడా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. మహిళా సాధికారత కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీలు, వడ్డీలేని రుణాలు, ఆదాయ వనరులు కల్పించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మహిళలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే హామీ అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు.మెదక్ ఖిల్లా చారిత్రక ప్రాధాన్యతను గుర్తిస్తూ తపాలా శాఖ విడుదల చేసిన ప్రత్యేక తపాలా కవర్‌ను మంత్రి ఆవిష్కరించారు. మెదక్ ఖిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. పర్యాటక రంగ అభివృద్ధితో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. అనంతరం కుచారం కస్తూర్బా బాలికల విద్యాలయంలో రూ.3.25 కోట్ల వ్యయంతో నిర్మించిన అదనపు మౌలిక సదుపాయాలను ప్రారంభించారు. విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్య, వైద్యం, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి రంగాల్లో ప్రజలకు మెరుగైన ఫలితాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

## ఆరో వార్డ్ పరిధిలో గల ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారికి ఇండ్ల పట్టాలు డోర్ నెంబర్లు వేయాలని వినతి పత్రం అందజేసిన -కౌన్సిలర్ అశోక్



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 17:6వార్డ్ ఇంద్రమ్మ కాలనీ ఏర్పడి సుమారు 18 సంవత్సరాలు కావస్తున్న అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంతవరకు పట్టాలు ఇవ్వకపోవడం ఆశ్చర్యమైన విషయం.ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే ఆర్డిఓ ఎమ్మార్వో స్పందించి వెంటనే ఇండ్ల పట్టాలు ఇల్లు కొనుక్కొని సుమారు పది సంవత్సరాలు నివాసముంటూ తమపై కరెంటు మీటర్ ఉంటే సంబంధిత అధికారులు ఎంక్వయిరీ చేసి పొజిషన్ సర్టిఫికెట్ ద్వారా డోర్ నెంబర్ వేయవలసిందిగా ఆర్డీవో కి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి స్థానిక కౌన్సిలర్ ఆడొత్ అశోక్ వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఆరోవార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటకృష్ణ మిర్యాలగూడ యూత్ అసెంబ్లీ కన్వీనర్ నాగు నాయక్ పల్లె భాస్కర్ ఒంటెద్దు లక్ష్మారెడ్డికొట్టఆంజనేయులుపసుపులేటి సైదులు కొమ్ము కోటి కాలనీవాసులు పాల్గొన్నారు

# శంభులింగేశ్వర స్వామికి వెండి నాగపడగ విరాళం



మనప్రజాప్రతినిధి// కొండపాక మండల: దుద్దెడ గ్రామంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ స్వయంభూ శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన భక్తుడు మండల కవిత జ్ఞానేశ్వర్ దంపతులు స్వామివారికి 134 గ్రాముల బరువు గల వెండి నాగపడగను కానుకగా సమర్పించారు.ఎంతో ప్రాశస్త్యం కలిగిన స్వయంభూ శంభులింగేశ్వర స్వామికి పవిత్రమైన నాగుల పంచమి రోజున వెండి నాగపడగను బహూకరించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. స్వామివారికి వెండి ఆభరణాన్ని సమర్పించిన దాత జ్ఞానేశ్వర్‌కు ఆలయ పాలక మండలి సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వెండి నాగ పడగ సమర్పించిన అనంతరం శంభు దేవునికి అభిషేకం చేసిన దాతలు మండల కవిత జ్ఞానేశ్వర్.ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి అధ్యక్షుడు మంచాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోనె శ్రీనివాస్, నర్ర దేశాయిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల పరిరక్షణ కోసం నిరసన






మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 17:తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో అండగా నిలిచాయి అయితే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాలకు మోక్షం పలికే విధంగా వ్యవహరిస్తూ అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో ప్రయోజనాలు అందకుండా చేస్తున్న తీరును నిరసిస్తూ మిర్యాలగూడ డివిజన్ ఆర్డీవో కార్యాలయం ఎదుట టీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్లు వార్డు ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందిఅనంతరం ఆర్డీవో శ్రీ రమణారెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేసి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని కోరడం జరిగింది అదేవిధంగా ఒంటరి మహిళ పెన్షన్‌కు దరఖాస్తు చేసుకునే మహిళలకు ఎమ్మార్వో కార్యాలయం ద్వారా అవసరమైన ధృవీకరణ పత్రాలను సులభంగా జారీ చేయాలని అర్హత కలిగిన మహిళలు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు దూరం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లడం జరిగిందిపేద ప్రజల సంక్షేమానికి ఉపయోగపడే పథకాలను నిర్వీర్యం చేయకుండా వాటిని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది ప్రజా సంక్షేమం కోసం టీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు తదుపరి నల్గొండ జిల్లా కలెక్టర్ శ్రీ బడుగు చంద్రశేఖర్ కూడా గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎం డి ఇలియాస్ ఖాన్ కౌన్సిలర్లు దీపిక విజయ్ జానకమ్మ దుర్గాప్రసాద్ లావుడి అరుణ సుధాకర్ సందేశ్ రజిని అంజన్ రాజు మద్రి అంజిబాబు తిరుమలగిరి వజ్రం వడ్డేపల్లి శ్రీనివాస్ జన్నపాల సునీత కిరణ్ ఎర్రమల దినేష్ నాయకులు జి డి ఆర్ జానీ వార్డు ఇంచార్జ్ లు భూక్య రాంబాబు రమావత్ భీమ్లా నాయక్ ఐల వెంకన్న గౌడ్ కందగట్ల అశోక్ పందిరి వేణు షేక్ మస్తాన్ షేక్ ఖలీల్ గౌటే కనకయ్య, దుర్గయ్య ఎండి గయాస్ ఆలీం కడియం సైదులు రాజనబోయిన గోపి యాదవ్ తదితరులు ఉన్నారు

# ప్రత్యేక పూజలు నిర్వహించినా ఎమ్మెల్యే బత్తుల



మనప్రజాప్రతినిధి// మిర్యాలగూడ టౌన్ ఆగస్టు 17:మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపాటి నవీన్ కుమార్ మిర్యాలగూడ 1టౌన్ ప్రెసిడెంట్ కోడిరెక్క ఇంద్ర కుమార్ మిర్యాలగూడ మండల అధ్యక్షులు గుండు నరేందర్ దామరచర్ల మండల అధ్యక్షులు నాగు నాయక్ వేములపల్లి మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా వారు యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని, స్వామివారికి స్వయంగా ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మిర్యాలగూడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారుఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కు అర్చకులు అధికారులు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు పూజా కార్యక్రమాల అనంతరం వేదపండితులు వారికి వేదాశీర్వచనం చేయగాఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారుఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మర్పడగ క్షేత్రంలో ఘనంగా నాగులపంచమి వేడుకలు



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్: మర్పడగ గ్రామంలోని శ్రీవిజయదుర్గాసమేత సంతానమల్లికార్జునస్వామి క్షేత్రంలో శ్రావణ సోమవారం, నాగులపంచమి కలిసి రావడంతో క్షేత్రంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయం 6-30 గంటలకు క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ పర్యవేక్షణలో గణపతిపూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సంతాన మల్లికార్జున స్వామికి లఘున్యాస పూర్వకంగా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం విజయదుర్గామాతకు, సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగులపంచమిని పురస్కరించుకొని వల్మీక పూజ (పుట్టపూజ) నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో పాలు పోసి, సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్రం శివనామస్మరణతో మారుమ్రోగింది. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు.

## డిమాండ్ పరిష్కరించే వరకు దీక్ష ఆపేది లేదు– సర్పంచ్ బంజ లావణ్య రవి ఐదవ రోజు చేరిన నిరాహార దీక్ష

మన ప్రజా ప్రతినిధి నర్సాపూర్ 17: తెలంగాణ పబ్లిక్ స్కూల్ వెల్దుర్తి లోనే ఏర్పాటు చేయాలనిడిమాండ్ చేస్తూ శేరిలా గ్రామస్థులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నేటికి 5వ రోజుకు చేరుకున్నాయి.గ్రామంలోని యువకులు, మహిళలు, రైతులు వంతుల వారీగా దీక్షలో పాల్గొంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటివరకు స్పందించకపోవడంతో దీక్షా శిబిరంలో ఉద్రిక్తత నెలకొంది.దీక్షలో కూర్చున్న గ్రామస్తులు మాట్లాడుతూ "మా గ్రామ సమస్యను పరిష్కరించే వరకు ఈ దీక్ష కొనసాగుతుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలి" అని డిమాండ్ చేశారు.వారికి పలు గ్రామాల ప్రజలు, సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బత్తుల నవీన్ వార్డు మెంబెర్ గోగుల యాదగిరి కాంగ్రెస్ నాయకులు బండ మల్లేష్ డాకులు జగ్గలింగం తదితరులు పాల్గొన్నారు.






## ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం...

మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట డివిజన్ కార్యాలయం డిఎస్పీ ప్రసన్న కుమార్.సోమవారం రోజు సూర్యాపేట డివిజన్ కార్యాలయం నందు డిఎస్పీ ప్రసన్న కుమార్ పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి బాధితుల నుండి పిర్యాదులు స్వీకరించి బాధితులతో మాట్లాడారు. సమస్యలు సంభదిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం డివిజన్ స్థాయి పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినది అని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు.




# పోలీస్ గ్రీవెన్స్ డే...

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా ఎస్పీ కార్యాలయం బాధితుల పిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్‌లి ..సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ పిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పి గారిని ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్పి ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పి తెలిపారు.చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## కేజివిపి నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి వివేక ఎంపీ రఘునందన్ రావు

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 17:విద్యార్థులు ఇష్టంతోకష్టపడి చదివి, ఉన్నత స్థాయికి ఎదగాలని, పోటీ ప్రపంచంలో పోటీ పడాలని, రాష్ట్ర కార్మిక శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి డ్రాక్టర్ గడ్డం వివేక్ వెంకట్ స్వామి అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయులు నూతన విద్యా బోధన చేసి, భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. సోమవారం చేగుంట మండలం రెడ్డి పల్లి గ్రామంలో సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో 2 కోట్ల 30 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నూతన భవనం, అదనపు తరగతి గదులు, ప్రయోగశాల భవనాలను జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, ఎంపీ రఘనందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, దుబ్బక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి , సర్పంచ్ నర్సింహా, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళ్ రావు తో,కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విద్య ఎంతో అవసరమని, ప్రపంచంలో మానవుడు తలుచుకుంటే సాధ్యం కాంతి ఏమీ లేదని అన్నారు. గొప్ప చదువులు చదివి సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని, ప్రతి ఒక్కరికి సంస్కారం, ధ్యానం ఎంతో అవసరమని సూచించారు.ఈ కార్యక్రమం జిల్లా విద్యాధికారి రాజు, మండల పత్రిక అధికారి హేమ భార్గవి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ భవాని రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో భవయ్య, తాసిల్దార్ బాల లక్ష్మి, ఎంపీడీవో చిన్నారెడ్డి, వివిధ మండల శాఖ అధికారులు,వివిధ పార్టీ ల మండల అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ జిల్లా కలెక్టర్ కె. హైమావతి

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,మద్దూరు, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన అస్వస్థతకు గురైన విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి వైద్యులను ఆదేశించారు. విద్యార్థినులు పూర్తిగా కోలుకునే వరకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ చేర్యాల పట్టణంలోని సామాజిక ఆసుపత్రిని సందర్శించారు.ఈ నెల 16న మద్దూరు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో చోటుచేసుకున్న ఘటన విచారకరమన్నారు. విద్యార్థినుల ఆరోగ్యం మెరుగుపడే వరకు వైద్యులు ప్రత్యేక శ్రద్ధతో చికిత్స అందించాలని ఆదేశించారు.విద్యార్థినులు ధైర్యంగా ఉండాలని,వైద్యులు సూచించిన విధంగా మందులు,ఆహారం తీసుకోవాలని సూచించారు.ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని,వారికి పూర్తి స్థాయిలో వైద్యం అందిస్తామని భరోసా కల్పించారు.విద్యాలయాన్ని కూడా స్వయంగా పర్యవేక్షించి వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.చదువు, ఆరోగ్యం,వసతి,విషయంలో విద్యార్థినులకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ప్రస్తుతం విద్యార్థినుల ఆరోగ్యం నిలకడగా ఉందని,పూర్తిగా కోలుకునే వరకు వైద్య సేవలు కొనసాగుతాయని తెలిపారు.విద్యార్థినుల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కె. హైమావతి భరోసా ఇచ్చారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

మనప్రజాప్రతినిధి// సూర్యాపేట జిల్లా:ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు.. మండల స్థాయి ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి ప్రజావాణి దరఖాస్తులు 95సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంపై కూడా కలెక్టర్ సమీక్షించారు. మండల స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారుసోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 43 దరఖాస్తులు, డి పి ఓ 8,డిడబ్ల్యుఓ 3, , డి ఏం అండ్ హెచ్ ఓ 3, మిగిలిన 38 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 95 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఎ పిడి సన్యాసయ్య, డిఇఓ అశోక్, డిపిఓ యాదగిరి, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు



## కుటుంబ సభ్యులను చల్లగా చూడలని నాగ దేవతను వేడుకుంటూ ప్రత్యేక పూజలు నాగులమ్మ దేవాలయంలో నాగుల పంచమి వేడుకలు

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్టు 17:చేగుంట పట్టణ కేంద్రం లోని నాగులమ్మ దేవాలయం వద్ద సోమవారం నాగుల పంచమి పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులను సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని మహిళలు నాగదేవతను వేడుకుంటూ ప్రత్యేక పూజలు చేశారు.నాగుల పంచమిని పురస్కరించుకుని ఆలయ పరిసరాల్లోని పుట్టల వద్దకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పుట్టలకు పసుపు, కుంకుమ సమర్పించి, పాలు పోసి నాగదేవతను భక్తిశ్రద్ధలతో పూజించారు. తమ కుటుంబాలను చల్లగా చూడాలని, ఇంటిల్లిపాదీ సుఖసంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని స్వామివారిని ప్రార్థించారు. నాగదేవతకు నైవేద్యాలు సమర్పించడంతో పాటు ప్రతి ఏటా నిర్వహించే నాగుల పంచమి వేడుకలను చందాయిపేట్, మక్కారాజ్ పేట్ కర్ణాల పల్లి, గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.



## వెల్దుర్తి లో భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు"

మన ప్రజా ప్రతినిధి నర్సాపూర్ 17 :శ్రావణ మాసంలో వచ్చే ముఖ్య పండుగలలో ఒకటైన నాగుల పంచమిని గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.ఉదయాన్నే మహిళలు, పుట్టల దగ్గరకు వెళ్లి నాగదేవతకు పాలు, పసుపు, కుంకుమ, పూలు సమర్పించి పూజలు చేశారు. కుటుంబంలో సుఖసంతోషాలు, పాము కాటు బారిన పడకుండా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయాల్లో పూజారులు ప్రత్యేక హోమాలు, అభిషేకాలు చేశారు. భక్తులు ఉపవాసం ఉండి సాయంత్రం ప్రసాదం స్వీకరించారు. "ప్రకృతిని పూజించడమే మన సంస్కృతి. నాగులను కాపాడితే మన పంటలు కాపాడ బడతాయి" అని గ్రామ పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువతులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి....



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఖమ్మం ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.రఘునాధపాలెం మండలం పాపటపల్లి గ్రామానికి చెందిన చౌడవరపు దుర్గమ్మ తన కుమారుడు తనను అనేక బాధలు పెడుతున్నారని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కల్లూరు మండలం ఓబులరావు బంజర గ్రామానికి చెందిన భూక్యా మురళీ తాను శారీరకంగా దివ్యాంగుడినని తాను డిగ్రీ బీకాం కంప్యూటర్ చదివానని తనకు ఏదైనా ప్రభుత్వ శాఖలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కొణిజర్ల మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన రైతులు సర్వేనెంబర్ 19 లో తమ పూర్వీకుల నుంచి వారసత్వంగా వ్యవసాయం సాగు చేసుకుంటున్నామని, సర్వే నెంబర్ 19 అటవీ భూమికి సరిహద్దున ఉన్నందున పట్టా పాస్ పుస్తకాలు రాలేదని, 1950 మ్యాపు ప్రకారం తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సభ్యులు తమకు నాలుగు నెలలుగా పెండింగ్ ఉన్న జీతాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఎస్ ఈ మిషన్ భగీరథకు రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన కే. ఉపేందర్ తాను రెండు సంవత్సరాలుగా ర్యాపిడో బైక్ నడుపుకుంటున్నాని, ఎస్సీ కార్పొరేషన్ లో ఆటో కొరకు దరఖాస్తు చేసుకున్నానని చాలా పేదరికంలో ఉన్నానని తనకు ఆటో ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో 'ప్రజావాణి'ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత: ఎడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్.మొత్తం 92 వినతులు స్వీకరణ.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో సోమవారం రోజున నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్ మరియు జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) మాలతి ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, ప్రజావాణిలో సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరిధిలో త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ రోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు, దరఖాస్తుదారులు మొత్తం 92 అర్జీలను అధికారులకు సమర్పించారు. ఇందులో ప్రధానంగా రెవెన్యూ, భూసంబంధిత సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, పింఛన్లు, డ్రైనేజీ, రహదారులు, తాగునీటి సరఫరా వంటి పౌర సమస్యలు, ఆసరా పింఛన్లు మరియు ఇతర సంక్షేమ పథకాల పై దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని అన్ని శాఖల జిల్లా అధికారులు (డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్), కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ గడువు దాటినా కదలని సీఐలు..

### -రాజకీయ పలుకుబడితో పోస్టింగులపై కొనసాగింపు?
### -కొత్త ఎస్సైలు.. ప్రొబేషన్ పేరుతో అడ్డుపెట్టుకుంటున్నారా?
### -ఆమ్యామ్యాల ఆరోపణలపై పోలీస్ శాఖలో చర్చ

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి ఆదేశాల మేరకు హబ్సిగూడ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ ధర్నాలో మాజీ కార్పొరేటర్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి షరతులు,ఆటంకాలు లేకుండా యధావిధిగా కొనసాగించాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకాలను కొనసాగించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి పథకాలను యధావిధిగా కొనసాగించాలని కోరారు.ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండలాల స్థాయి ప్రజావాణిలో అందిన ఫిర్యాదులు




మన ప్రజా ప్రతినిధి కొండపాక/కుకునూరుపల్లి మండల్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠదంగా చేపట్టిన మండలాల స్థాయిలోనే ప్రజా సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన మండలాల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం రోజు కొండపాక, కుకునూరుపల్లి మండల కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణిలో కొండపాక మండలానికి మొత్తం 13 ఫిర్యాదులు అందాయని, ఇందులో హౌసింగ్ శాఖకు సంబంధించి ఐదు వినతి పత్రాలు, రెవెన్యూ కి సంబంధించి మూడు వినతి పత్రాలు, ఎంపీ ఓ కు రెండు,విద్యుత్ శాఖకు సంబంధించి ఒకటి, ఎక్సైజ్, ఆర్ అండ్ బి శాఖలకు సంబంధించి ఒక్కోటి వినతి పత్రాలు అందాయని కొండపాక ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. అలాగే కుక్కునూరుపల్లి మండలానికి రెవెన్యూ శాఖకు సంబంధించి తొమ్మిది వినతి పత్రాలు రాగా, ఆర్ అండ్ బి, ఎంపీ ఓ కలిపివినతి అందిన వినతి పత్రాల్లో , ఎక్సైజ్ శాఖకు ఒక వినతి పత్రం తో కలిపి మొత్తం 28 ఫిర్యాదులు అందినట్టు కుకునూరు పల్లి ఎమ్మార్వో, ఎంపీడీవోలు తెలిపారు. ప్రజావాణిలో వచ్చినా ఈ ఆర్జీలకు గాను సత్వర పరిష్కారాలు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు

# మద్దూరు కస్తూర్బా పాఠశాలలో ఫుడ్ పాయిజన్..




మనప్రజాప్రతినిధి// మద్దూరు:19 మంది విద్యార్థులకు అస్వస్థతపాఠశాల సమస్యల పై ఉన్నతాధికారులకు అనేకసార్లు వివరించానని చెప్పిన ప్రిన్సిపాల్దజనగామ నియోజకవర్గం.సిద్దిపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. పాఠశాలలో కలుషిత ఆహారం, అపరిశుభ్ర పరిసరాల కారణంగా 19 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనారు.పాఠశాలలో బియ్యం,అరటి పండ్లు,రవ్వ తదితర ఆహార పదార్థాల్లో పురుగులు కనిపించినట్లు తెలుస్తోంది అలాగే వంటగది పరిసరాలు, నీటి వినియోగం,పారిశుద్ధ్య పరిస్థితులపై కూడా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభావం చూపినట్లు పరిస్థితలను చుస్తే తెలుస్తుంది.అస్వస్థతకు గురైన విద్యార్థులకు వాంతులు తదితర లక్షణాలు కనిపించడంతో వారిని చికిత్స నిమిత్తం చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.విద్యార్థులకు చికిత్స అందిస్తున్న చేర్యాల వైద్యాధికారులు దేవేందర్,మద్దూరు వైద్యాధికారి డాక్టర్ రజిత ని అడుగగా విద్యార్థినిలు ఆరోగ్యంగానే ఉన్నారని, వారి పరిస్థితి ఇప్పుడు బాగుందని తెలపడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ ఘటనపై మీడియాకు వివరాలు వెల్లడించారు.ఘటన విషయం తెలుసుకున్న తహసీల్దార్ ఏజీ రహీం,ఎంపీడీఓ రామ్మోహన్,డాక్టర్ రజిత,ఎస్ఐ ఎండి అసిఫ్. సిద్దిపేట జిల్లా డి ఎం హెచ్ ఓ.పాఠశాలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు.విద్యార్థుల అస్వస్థతకు అసలు కారణాలు ఏమిటనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు.పాఠశాలలో ఆహార పదార్థాల నాణ్యత, తాగునీరు,పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఇదే విషయమై ప్రిన్సిపల్ స్వప్నను వివరణ అడగగా కళాశాలలో ఉన్న డ్రైనేజీ సమస్య వాస్తవమేనని ఈ సమస్య గురించి గత రెండు సంవత్సరాలుగా ఉన్నతాధికారులకు తెలుపుతున్నానని సమస్యను పరిష్కరిస్తామని చెప్పారని అన్నారు.అనారోగ్యం బారిన పడిన విద్యార్థులను వెంటనే మద్దూరు మండల కేంద్రంలో ఉన్న హాస్పటల్లో చేర్పించామని,అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేశామని వారి పరిస్థితి ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు.కళాశాలకు వచ్చిన ఉన్నతాధికారులను అడుగగా సమస్యల ను పరిశీలించామని పాఠశాలలో ఉన్న డ్రైనేజీ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని అలాగే పాఠశాలకు సంబంధించిన అన్ని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూస్తామని తెలిపారు.







# గ్రామ సమస్యల పై మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేసిన ఉపసర్పంచ్




మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, ఆగస్టు 17 :మెదక్ జిల్లా, చేగుంట మండల పరిధిలోని రెడ్డిపల్లి కాలనీలో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని రుక్మాపూర్ గ్రామ ఉపసర్పంచ్ కొలుపుల రామస్వామి కలిసి గ్రామాభివృద్ధి పనులపై వినతిపత్రం సమర్పించారు. రుక్మాపూర్ నుండి రెడ్డిపల్లి వరకు, రుక్మాపూర్ నుండి చిత్తోజిపల్లి వరకు, రుక్మాపూర్ నుండి కరీంనగర్ వరకు బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే రుక్మాపూర్ గ్రామంలో 1200 మీటర్ల అండర్ డ్రైనేజీ నిర్మాణం, ఎస్సీ కమ్యూనిటీ హాల్, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, రజక ధోబీఘాట్ నిర్మాణంతో పాటు గ్రామానికి ప్రాథమిక వైద్యశాల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి సంబంధిత పనుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న జిల్లా కలెక్టర్‌కు సూచిస్తూ నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావుకు ఉపసర్పంచ్ కొలుపుల రామస్వామి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి ఆదేశాల మేరకు హబ్సిగూడ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ ధర్నాలో మాజీ కార్పొరేటర్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి షరతులు,ఆటంకాలు లేకుండా యధావిధిగా కొనసాగించాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకాలను కొనసాగించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి పథకాలను యధావిధిగా కొనసాగించాలని కోరారు.ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# ఎల్‌నినో ప్రభావంతో వర్షాధార పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 17 :మిర్యాలగూడ రైతువేదికలో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలు మరియు వర్షాధార పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా పిసిసి డిలీగెట్ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి మేకల ఋషేంద్రమని ఏ ఈ ఓ మాలవత్ రమేష్ రైతులకు పలు సూచనలు చేశారు తక్కువ నీటి లభ్యత ఉన్న పరిస్థితుల్లో వరి పంటకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల వర్షాధార పంటలను ప్రోత్సహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు కేతావత్ జవహర్ ప్రవీణ్ రైతులు మోహన్ రెడ్డి రాఘవ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారువర్షాధార పరిస్థితులకు అనుగుణంగా కంది పెసర మినుము జొన్న సజ్జ రాగి నువ్వులు, ఆముదం వంటి తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు వర్షాధార పంటలు తక్కువ నీటి అవసరం స్థిరమైన సాగు రైతు సంక్షేమమే వ్యవసాయ శాఖ లక్ష్యం

# ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ఆరా



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. మద్దూరు మండలంలోని కేజీబీపీ స్కూల్లో ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఫోన్‌లో వైద్యులను సంప్రదించి ఆరా తీశారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది? ప్రస్తుతం ఎలాంటి చికిత్స అందిస్తున్నారు? వారి ఆరోగ్యం నిలకడగా ఉందా? అంటూ డాక్టర్ ని అడిగి వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని,వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వైద్యులకు సూచించారు.విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చేర్యాల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మంజ మల్లేశం,జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ తాటికొండ సదానందం,చేర్యాల మండల యూత్ అధ్యక్షుడు భూమిని బాలరాజ్,కాంగ్రెస్ నాయకులు పెద్దుట్ల మహేందర్ రెడ్డి,నాగపురి గ్రామ అధ్యక్షుడు చెన్నేమల్లు బాబు,శభాష్ గూడం గ్రామ శాఖ అధ్యక్షుడు యామ సిద్దులు,యూత్ నాయకులు సామని మహేందర్,తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఆయన చూపిన శ్రద్ధ, ఆప్యాయత అభినందనీయం. డాక్టర్స్ కొనియాడారు.



# కళ్యాణ లక్ష్మి,రైతు బీమా పథకాలను అమలు చేయాలి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:చేర్యాల పట్టణ కేంద్రంలో పట్టణ బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి,రైతుబీమా, పథకాల అమలు కోసం,ఎమ్మార్వో కి మెమోరాండం,ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమం ఉద్దేశించి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఎన్నో అమలు కానీ వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందని,వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇచ్చిన హామీలను అమలు చేయలేదని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం, రైతన్నల కోసం,తీసుకొచ్చిన రైతు బీమా,కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,లాంటి పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వము నిర్లక్ష్యం వహిస్తుందని,ఇట్టి పథకాలను రద్దు చేసే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అట్టి నిర్ణయాన్ని మార్చుకోవాలని పేదలకు ఉపయోగపడే పథకాలను వెంటనే అమలు చేయాలని చేర్యాల బీఆర్ఎస్ నాయకులు,ముస్త్యాల నాగేశ్వరరావు,మున్సిపల్ చైర్ పర్సన్ ముస్త్యాల అరుణ బాల నరసయ్య,వైస్ చైర్ పర్సన్ మేడిశెట్టి ఉమ లు డిమాండ్ చేశారు.అలాగే మద్దూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో అస్వస్థత గురైన విషయం తెలుసుకొని,చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిలను,డాక్టర్లని అడిగి తెలుసుకున్నారు.ఈ ఘటనకు బాధ్యులైన సిబ్బందిపై,సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నిమ్మ సుప్రజ,కమలాపురం గీతాంజలి,టౌన్ జాయింట్ సెక్రెటరీ బురగోని తిరుపతి గౌడ్,సీనియర్ నాయకులు,అంకుగారి శ్రీధర్ రెడ్డి,బిరెడ్డి ఇన్నారెడ్డి,కందుకూరి సిద్ధి లింగం గుప్తా,ఎర్రోళ్ల రామచంద్రం,మంచాల కొండయ్య,రాళ్ల బండి పరిపూర్ణం,పచ్చి మడ్ల మానసగౌడ్,రామగళ్ళ బాబు,భూమిగారి రాజేందర్,అవుశర్ల కిష్టయ్య,అవుశర్ల కిషోర్,ముచ్చెందర్, నవీన్,పాల్గొన్నారు.

# నాగారం డివిజన్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశంలో వజ్రేష్ యాదవ్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం డివిజన్ అధ్యక్షులు భూమయ్య యాదవ్ గారి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యల పరిష్కారం, రాబోయే కార్యక్రమాలపై నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని వజ్రేష్ యాదవ్ సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ గారితో పాటు డివిజన్ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ గణేష్‌వాడలో ఘనంగా గణేష్ మండప నిర్మాణానికి భూమిపూజ



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.జనగామ పట్టణంలోని గణేష్‌వాడలో గల బొర్ర వెంకన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో గణేష్ మండప నిర్మాణానికి భూమిపూజ,శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్,బొర్ర వెంకన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గణేష్ మండప నిర్మాణానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గాడిపల్లి ప్రేమలతా రెడ్డి,కౌన్సిలర్ గోపగోని సుగుణాకర్,ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న సందర్భంగా గౌడ కులస్తుల సమావేశం



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పు కోరుకున్న విప్లవ వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి నిర్వహించేందుకుగాను కార్యాచరణ రూపొందించే భాగంగా కొండపాక మండల వ్యాప్తంగా ఉన్న గౌడ కులస్తులు వెలికట్ట క్రాస్ రోడ్డులోసమావేశం నిర్వహించుకున్నారు. కొండపాక మండల గౌడ కులస్తుల సంఘ నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడిన చింతల సాయిబాబా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో విప్లవ వీరుని జయంతి వేడుకలు, చేపట్టాల్సిన కార్యక్రమాలు లాంటి పలు విషయాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల సమితి రాష్ట్ర కో కన్వీనర్ అంబటి బాలచంద్ర గౌడ్, మండల గౌరవ అధ్యక్షుడు పెద్ద అంకుల్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు కొయ్యడ వెంకటేశం,గౌడ్ ప్రధాన కార్యదర్శి గుండాల వెంకటేశంగౌడ్, సంయుక్త కార్యదర్శి,ప్రధాన కార్యదర్శి సుంకరి రమేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు మెరుగు రాములు గౌడ్, నరిగొప్పుల లింగం గౌడ్, వడ్లకొండ మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.చేర్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. బయోమెట్రిక్ హాజరు నమోదును తనిఖీ చేశారు.అనంతరం మున్సిపాలిటీలో రోజువారీగా చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఇంటింటి చెత్త సేకరణ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు,చేయూత పెన్షన్ దరఖాస్తుల స్వీకరణతో పాటు ఇతర కార్యక్రమాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తూ విధులను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు.

